@netifocusnews @focustv
http://epaper.netifocusnews.com
www.netifocusnews.com
TS-18-0006625

FOCUS TELUGU TV
అనునిత్యం - ప్రజాపక్షం

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: యం.తరుణ్ || తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక || హైదరాబాద్ || శుక్రవారం 06, సెప్టెంబర్ 2024 || పేజీలు: 04

## భద్రాద్రి జిల్లాలో ఎన్‌కౌంటర్

### ఆరుగురు మావోయిస్టులు మృతి



భద్రాద్రి కొత్తగూడెం, (నేటి ఫోకస్ న్యూస్)-సెప్టెంబర్ 05:

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్** జరిగింది. గ్రేహౌండ్స్ బలగాలు, లచ్చన్న దళానికి మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావో యిస్టులు మృతిచెందారు. కొత్తగూడెం, ములుగు జిల్లాల సరిహద్దుల్లోని గుండాల, కరకగూడెం మడలాల పరిధిలో ఉన్న అటవీ ప్రాంతంలో గ్రేహౌం డ్స్ బలగాలు మావోయిస్టుల కోసం గాలింపు చేపట్టాయి. ఈ క్రమంలో పోలీసులకు ఎదురుపడిన మావోయిస్టులు.. కాల్పులు జరిపారు. దీంతో ప్రతిగా భద్రతా బలగాలు జరిపిన కాల్పుల్లో ఆరుగురు మావోయిస్టుల మరణించారు. మృతుల్లో లచ్చన్న కూడా ఉన్నట్లు తెలుస్తున్నది.కాగా, గతకొంత కాలంగా గుండాల, కరకగూడెం అటవీ ప్రాంతంలో మిగతా 2లో..

## నా ఫోన్‌ని ట్యాప్ చేస్తున్నారు

### • హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి



హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-సెప్టెంబర్ 05:

**కాంగ్రెస్ ప్రభుత్వం తన ఫోన్‌ని ట్యాప్** చేస్తోందంటూ హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలోని ప్రతి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీతో పాటు పార్లమెంట్ సభ్యుడి ఫోన్‌ని సైతం ట్యాపింగ్ చేస్తుందని ఆరోపించారు. కరీంనగర్‌లో గురువారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణమాఫీ జరుగకపోవడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని.. రాష్ట్రంలో కేవలం 40శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందన్నారు. అదికూడా ఏకకాలంలో జరుగలేదన్నారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో ఓడిపోయిన వారు చెక్కులు మిగతా 2లో..




## 27,862 విద్యాసంస్థలకు
# ఉచిత విద్యుత్



- ప్రభుత్వం గురువులకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నాం..
- విద్యా వ్యవస్థ ఇంకా మారాల్సి ఉంది
- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-సెప్టెంబర్ 05:

**తెలంగాణలోని మొత్తం** 27,862 ప్రభుత్వ విద్యా సంస్థలకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. గురువు లకు తమ ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తోందన్నారు. తెలంగాణలో పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు, వరదల కారణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరుకాలేకపోయారని తెలిపారు. మన విద్యావ్యవస్థ ప్రస్తుత కంపెనీల అవసరాలకు అనుగుణంగా లేదన్నారు. మన విద్యావ్యవస్థ ఇంకా మారాల్సి ఉందని పేర్కొన్నారు. అందుకే స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని తాము నిర్ణయించుకున్నామన్నారు. రాష్ట్రంలోని ఐఐటీలను అడ్వాన్స్ మిగతా 2లో..



## ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కి తొలి
# ప్రాధాన్యత

### గ్లోబల్ ఏఐ సదస్సులో 'ఫ్యూచర్ సిటీ' లోగో ఆవిష్కరణ..

- విప్లవాత్మక మార్పులకు హైదరాబాద్ మాదిరి ఏ నగరమూ సిద్ధంగా చేయాలి
- ఏఐ ద్వారా భవిష్యత్తుకు బలమైన పునాదులు వేస్తాం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- సరికొత్త ఆవిష్కరణలు ప్రపంచాన్ని మార్చివేశాయి

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-సెప్టెంబర్ 05:

**ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ విస్తరణకు** హైదరాబాద్ నగరమే కేంద్ర బిందువుగా ఉంటుందని, దేశంలో మరే ఇతర నగరం అందుకు సన్నద్ధం కాలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. నాస్కామ్ సహకారంతో తెలంగాణ మిషన్, వంటి ప్రణాళికలకు తోడు కొత్తగా నిర్మించబోయే ఏఐ హబ్ ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ ఒక తిరుగులేని నగరంగా వెలుగొందటం ఖాయమని అన్నారు. హైదరాబాద్ హెచ్ఐసీసీ వేదికగా రెండు రోజులపాటు జరిగే ప్రతిష్టాత్మకమైన ఏఐ గ్లోబల్ సదస్సును ముఖ్యమంత్రి ప్రారంభించారు. తెలంగాణ ఏఐ రోడ్ మ్యాప్‌ను, ఏఐ సిటీ నమూనాలను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. మిగతా 2లో..





## మానవ సేవయే
# మాధవ సేవ

- సిద్ధిపేట నుండి ఆరు లారీల నిత్యావసర సరుకులు
- ఖమ్మంకు ఇప్పుడు మేము పంపిస్తున్నాం..
- మాజీ మంత్రి హరీష్ రావు ➤ వివరాలు 02లో..



## వాయువ్య
### బంగాళాఖాతంలో అల్పపీడనం

- మరో ఐదు రోజులు భారీ వర్షాలు

➤ వివరాలు 02లో..

## శాశ్వత మరమ్మతులకు టెండర్లు

### మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి



హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-సెప్టెంబర్ 05:

**ప్రాజెక్టుల్లో జరిగే తప్పులకు** సంబంధిత చీఫ్ ఇంజినీర్లదే పూర్తి బాధ్యతని సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి హెచ్చరించారు. రాష్ట్రంలో వరద నష్టంపై నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులతో కలిసి క్షేత్రస్థాయిలోని సీఈలతో జలసౌధ నుంచి గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వరద నష్టం, ప్రమాదాలను నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్‌పాటిల్, ఈఎన్సీలు అనిల్‌కుమార్, నాగేందర్‌రావు, హరిరాం, శంకర్, సీఈలు మంత్రికి వివరించారు. వట్టెం, భక్తరామదాసు పంప్‌హౌజ్‌ల మునక, మున్నేరు వరద, సాగర్ ఎడమకాలువకు గండికి గల కారణాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ నిధుల విడుదలలో తీవ్ర జాప్యమవుతు న్నదని, ఫలితంగా క్షేత్రస్థాయిలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని అధికారులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం మిగతా 2లో..

# ఏఐకి తొలి ప్రాధాన్యత ఇస్తాం..

(మొదటి పేజీ తరువాయి..)

సాంకేతికత, ఆవిష్కరణ లేకుండా సమాజంలో మార్పులు అసాధ్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పారిశ్రామిక రంగంలో కొత్త విప్లవాలు పుట్టుకొచ్చిన ప్రతిసారి వాటి భవిష్యత్తును అంచనా వేయడంలో తడబాట్లు జరిగాయని, ప్రస్తుత ఏఐ విప్లవం విషయంలోనూ అదే జరుగుతోందని, మార్పుకు సిద్ధంగా ఉంటేనే ముందుకు వెళ్లగలమని చెప్పారు. ప్రస్తుతం ఏఐ విప్లవం కొనసాగుతోందని, ఆ రంగంలో అపారంగా ఉన్న అవకాశాలను అందిపుచ్చుకునేందుకు హైదరాబాద్ సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. ఏఐ రంగంలో రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాదులు వేస్తున్నామన్నారు. అందుకు ఏఐ నిపుణులతో కలిసి ప్రభుత్వం ముందుకు వెళుతోందని చెప్పారు. హైదరాబాద్ ను ఏఐ హబ్



గా తీర్చిదిద్దే ప్రయత్నంలో భాగంగానే గ్లోబల్ సదస్సును నిర్వహిస్తున్నామన్నారు. ఫ్యూచర్ సిటీలో నిర్మిస్తోన్న ఏఐ హబ్‌లో ప్రపంచ దిగ్గజ టెక్ కంపెనీలన్నీ భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, టెక్ రంగానికి చెందిన ప్రముఖులు, ఏఐ నిపుణులు పాల్గొన్నారు.

# మీడియా మాజీ డైరెక్టర్ దిలీప్ అరెస్ట్



హైదరాబాద్ (నేటి ఫోకస్ న్యూస్)-సెప్టెంబర్ 05: తెలంగాణ డిజిటల్ మీడియా మాజీ డైరెక్టర్ కొణతం దిలీప్‌ను సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారు. విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారనే ఆరోపణలతో ఆయనను అదుపులోకి తీసుకున్నారు. దిలీప్‌ను సీసీఎస్ పోలీసులు విచారిస్తున్నారు.



### ప్రజా పాలన అంటే ప్రశ్నించే వాళ్ల గొంతు నొక్కడమేనా?: కేటీఆర్ (బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్)

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిలీప్ అరెస్టును తీవ్రంగా ఖండించారు. ప్రజా పాలన అంటే ప్రశ్నించే వాళ్ల గొంతు నొక్కడమేనా? అని కేటీఆర్ నిలదీశారు. దిలీప్‌ను అక్రమంగా అదుపులోకి తీసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అసమర్థతను, చేతగానితనాన్ని దిలీప్ కొంతకాలంగా ప్రశ్నించటాన్ని రేవంత్ సర్కార్ తట్టుకోలేకపోతోందన్నారు. కొన్ని రోజుల క్రితం కూడా తప్పుడు కేసులో ఇబ్బంది పెట్టాలని ప్రయత్నిస్తే హైకోర్టు చీవాట్లు పెట్టినా బుద్ధి రాలేదన్నారు. ఎలాగైనా దిలీప్ గొంతు నొక్కాలన్న ఉద్దేశంతో మరోసారి అక్రమంగా అదుపులోకి తీసుకున్నారని ఆరోపించారు. కనీస సమాచారం ఇవ్వకుండా ఏ కేసులో అదుపులోకి తీసుకుంటున్నారో కూడా చెప్పకుండా అరెస్ట్ చేశారని విమర్శించారు. అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో పాలన కొనసాగించవచ్చనుకుంటే అది మీ భ్రమే అవుతుందని హెచ్చరించారు.



### కొణతం దిలీప్ అక్రమ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నా : హరీష్ రావు

తెలంగాణ డిజిటల్ మీడియా మాజీ డైరెక్టర్, ప్రముఖ తెలంగాణవాది కొణతం దిలీప్‌ను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ అరెస్టు తెలంగాణలో పెచ్చుమీరుతున్న నిరంకుశత్వానికి స్పష్టమైన సంకేతం అని ఆయన తెలిపారు. ఈ మేరకు హరీశ్‌రావు ట్వీట్ చేశారు. గత కొంతకాలంగా కాంగ్రెస్ ప్రభుత్వం తప్పులను సోషల్ మీడియాలో దిలీప్ కొణతం ఎత్తి చూపుతున్నారు. ఈ క్రమంలో దిలీప్‌ను రేవంత్ సర్కార్ టార్గెట్ చేసింది. గత ఆరు నెలల నుంచి దిలీప్‌ను పోలీసులు వేధిస్తూనే ఉన్నారు. గతంలోనే ఒక అక్రమ కేసు పెడితే%ా% రేవంత్ ప్రభుత్వానికి హైకోర్టు మొట్టికాయలు వేసింది. దిలీప్‌ను అరెస్టు చేయొద్దని కోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. కానీ ఇవాళ ఎలాంటి కారణం చెప్పకుండా ఆయనను పోలీసులు బలవంతంగా తీసుకెళ్లారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఆదేశాలు ఉన్నాయి%ా% మమ్మల్ని ఏ వివరాలు అడగొద్దని పోలీసులు చెప్పారు. కేసు ఎఫ్ఐఆర్ వంటి అంశాలపై పోలీసులు ఇప్పటివరకు స్పష్టత ఇవ్వలేదు



### ప్రశ్నించే గొంతులను అడ్డుకోలేరు : జగదీష్ రెడ్డి

రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తుంది. అందులో పోలీస్ వ్యవస్థ కూడా భాగం అవ్వడం దురదృష్టకరమని మాజీ మంత్రి,సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. తెలంగాణ డిజిటల్ మీడియా మాజీ డైరెక్టర్ కొనతం దిలీప్ అక్రమ అరెస్టును ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొణతం దిలీప్‌ను పోలీసులు అక్రమంగా అదుపులోకి తీసుకున్నారు.కొంతకాలంగా ప్రభుత్వ అసమర్థతను, చేతగానితనాన్ని దిలీప్ ప్రశ్నించడాన్ని రేవంత్ సర్కారు తట్టుకోలేకపోతోందన్నారు.





# వరద బాధితులకు బాసటగా ఎస్.బి.ఐ ఉద్యోగులు

## ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.5కోట్లు విరాళం

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-సెప్టెంబర్ 05: వరద బాధితులను ఆదుకోవడంలో 'స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా' ఉద్యోగులు తమ ఉదారతను చాటుకున్నారు. సహాయ కార్యక్రమాల్లో ప్రభుత్వానికి అండగా 'తెలంగాణ ఎస్‌బీఐ ఉద్యోగులు' తమ ఒక రోజు వేతనం రూ.5 కోట్లు ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళమిచ్చారు. జూబ్లీ హిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను ఎస్‌బీఐ ప్రతినిధి బృందం కలిసి, రూ.5కోట్ల విరాళం చెక్కును అందజేశారు. సీఎం, డిప్యూటీ సీఎంను కలిసినవారిలో ఎస్‌బీఐ సీజీఎం రాజేష్ కుమార్ , డీజీఎం జితేందర్ శర్మ, ఏజీఎంలు దుర్గా ప్రసాద్, తనుజ్ తదితరులు ఉన్నారు. వరద బాధితులను ఆదుకోవడంలో ఎస్‌బీఐ ఉద్యోగులు చూపిన ఔదార్యాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభినందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన జే-పాల్ సంస్థ గ్లోబల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇక్బాల్ ధాలివాల్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ప్రముఖ పాలసీమేకర్, జే-పాల్ సంస్థ గ్లోబల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇక్బాల్ ధాలివాల్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. హైదరాబాద్ హెచ్ఐసీసీ వేదికగా జరుగుతోన్న ఏఐ గ్లోబల్ సదస్సు ప్రాంగణంలో వీరు సమావేశమయ్యారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగానికి రాజధానిగా హైదరాబాద్ ఫ్యూచర్ సిటీని నిర్మించే క్రమంలో తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు జే-పాల్ సంస్థ ముందుకొచ్చింది. జే-పాల్ గా వ్యవహరించే 'అబ్దుల్ లతీఫ్ జమీల్ పావర్టీ యాక్షన్ ల్యాబ్' సంస్థ ప్రజల జీవితాలు మెరుగుపర్చే పాలసీల రూపకల్పనలో, శాస్త్రీయ ఆధారాలతో కూడిన డేటా సేకరణలో అగ్రగామిగా కొనసాగుతోంది. ఇప్పటివరకు 80 దేశాల్లోని ప్రభుత్వాలు, సంస్థలకు 800కుపైగా విధానాలను అందించింది. ఈ సమావేశంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు , ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు , ఐటీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ , జే-పాల్ ప్రతినిధులు పాల్గొన్నారు.



**ముఖ్యమంత్రితో ఐబీఎం వైస్ ప్రెసిడెంట్ భేటీ..:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ప్రపంచ దిగ్గజ టెక్ సంస్థ ఐబీఎం వైస్ ప్రెసిడెంట్ (ఎమర్జింగ్ టెక్ అడ్వకెసీ) డానియెలా కాంబ్ మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ హెఐసీసీ వేదికగా జరుగుతోన్న గ్లోబల్ ఏఐ సదస్సు ప్రాంగణంలో వీరు సమావేశమయ్యారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ భవిష్యత్తు, నూతన ఆవిష్కరణల అన్వేషణ తదితర అంశాలపై చర్చించారు. తెలంగాణ రాజధాని హైదరాబాద్ శివారు ఫ్యూచర్ సిటీలో 200 ఎకరాల ప్రాంగణంలో అధునాతన ఏఐ సిటీని నిర్మిస్తోన్న విషయాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రస్తావించారు. ఫ్యూచర్ సిటీని ఏఐ రాజధానిగా తీర్చిదిద్దాలనే తెలంగాణ ప్రభుత్వ ప్రణాళికల పట్ల ఐబీఎం వైస్ ప్రెసిడెంట్ ఆసక్తి కనబరిచారు.

**ఏఐజీ హాస్పిటల్స్ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.కోటి విరాళం..:** వరద బాధితుల సహాయార్థం ప్రఖ్యాత ఏఐజీ హాస్పిటల్స్ యాజమాన్యం ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.1 కోటి విరాళం ఇచ్చారు. జూబ్లీ హిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ను కలిసి ఏఐజీ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ డి.నాగేశ్వరరెడ్డి, వైస్ చైర్మన్ పీవీఎస్ రాజు విరాళం చెక్కును అందజేశారు.

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో యోటా ఇన్‌ఫ్రా సంస్థ అధినేత సునీల్ గుప్తా భేటీ..:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని డేటా రంగంలో అగ్రగామి యోటా ఇన్‌ఫ్రా సంస్థ అధినేత సునీల్ గుప్తా మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ హెచ్ఐసీసీ వేదికగా జరుగుతోన్న ఏఐ గ్లోబల్ సదస్సు ప్రాంగణంలో వీరు సమావేశమయ్యారు. ఏఐ సిటీ అభివృద్ధికి సంబంధించి పలు అంశాలపై చర్చించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోన్న ఏఐ సిటీలో భాగస్వామిగా ఉండేందుకు యోటా ఇన్ఫ్రా ముందుకొచ్చింది. హైదరాబాద్‌లో జీపీఎస్ ఆధారిత ఏఐ క్లౌడ్ సేవలను ప్రారంభించడానికి సైతం సిద్ధమవుతోంది.

**వరద బాధితులకు అరబిందో ఫార్మా సంస్థ విరాళం..:** వరద బాధితుల సహాయార్థం ప్రఖ్యాత అరబిందో ఫార్మా సంస్థ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.5 కోట్లు విరాళం ఇచ్చింది. జూబ్లీ హిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ , ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క సంస్థ ప్రతినిధులు కలిసి, విరాళం చెక్కును అందజేశారు.



# ప్రైవేటు ఉపాధ్యాయులకు ఘన సత్కారం

- ఉపాధ్యాయుల కృషి గొప్పది.. • మాజీ ఎంపీపీ శ్రీరామ్మూర్తి

అశ్వరావుపేట, (నేటి ఫోకస్ న్యూస్): ఉపాధ్యాయ దినోత్సవం శుభ సందర్భంగా పలు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యానికి అలాగే ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు అందజేయడం జరిగిందని.. మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్ మూర్తి, బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. అశ్వరావుపేట పట్టణంతో పాటు మండలంలోని.. పలు ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులను, ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా.. సత్కరించి మెమొంటో గురువారం నాడు మాజీ ఎంపీపీ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులను సన్మానం చేయడం శుభ పరిణామం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, బిఆర్ఎస్ నాయకులు యుఎస్ ప్రకాష్ రావు, సంపూర్ణ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సంకా ప్రసాద్, తాడేపల్లి రవి పాల్గొన్నారు.



# కొమురయ్య సేవలు చిరస్మరణీయం

- సింగరేణి కార్మికుడు అనుభవించే ప్రతిహక్కు కొమరయ్య పోరాట ఫలమే
- వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు, ఎమ్మెల్యే కూనంనేని
- కొత్తగూడెంలో ఘనంగా కొమరయ్య 28వ వర్ధంతి



కొత్తగూడెం, (నేటి ఫోకస్ న్యూస్)-సెప్టెంబర్ 05: సింగరేణి కార్మికవర్గానికి కొమురయ్య చేసిన సేవలు చిరస్మరణీయమని, నేడు కార్మికులు అనుభవిస్తున్న ప్రతి హక్కు వెనుక కొమురయ్య పోరాటం, త్యాగం ఉందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ మాజీ ప్రధాన కార్యదర్శి, యూనియన్ వ్యవస్థాపక సభ్యులు, తెలంగాణ సాయుధ పోరాట యోధులు మనుబోతుల కొమురయ్య 28వ వర్ధంతిని ఏఐటియుసి, సిపిఐ ఆధ్వర్యంలో గురువారం నాడు ఘనంగా నిర్వహించారు. సింగరేణి ప్రధాన కార్యాలయం, రుద్రంపూర్ ఏరియాలోని కొమురయ్య విగ్రహాలకు తొలుత యూనియన్, పార్టీ ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ సింగరేణిలో ఎనిమిది గంటల పనివిధానాన్ని సాధించిన ఘనత కొమురయ్యదేనన్నారు. విచ్చలవిడిగా కొనసాగుతున్న కాంట్రాక్టు విధానాన్ని కొమురయ్య పోరాటాల ఫలితంగానే వెనక్కు పంపించగలిగాడని, ఆనాడు బావుల్లో పనిచేసే మహిళా కార్మికులకు సర్ఫేస్ ఉద్యోగాలు కల్పించడంలో, పది సంవత్సరాలలోపు పిల్లలతో పనిచేయించుకునే విధానాన్ని వ్యతిరేకించిబాల కార్మిక వ్యవస్థకు అనాడే స్వస్థిపలికించాడని కొనియాడారు. రేగే, జాదవ్ కమిటీల ద్వారా, ముజుందాస్, దాస్గుప్తా, రఘునాథ్ రెడ్డి అవార్డుల ద్వారా, పలు జాతీయ వేతన ఒప్పందాలు, సమ్మెపోరాటాల ద్వారా కార్మికులకు ఎన్నో హక్కు లు సాధించినపెట్టిన ఘనత కేవలం కొమురయ్యకే దక్కుతుందని పేర్కొన్నారు. నేటి పాలకులు, యాజమాన్యాలు తిరోగమన రీతిలో పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తూ కాంట్రాక్టీకరణ, ప్రైవేటీకరణవైపు పయనిస్తూ కార్మికులను కష్టాల్లోకి నెట్టుతున్నారని అన్నారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు వాసిరెడ్డి సీతారామయ్య, కె రాజ్ కుమార్, నాయకులు దమ్మలపాటి శేషయ్య, వంగ వెంకట్, జి వీరస్వామి, కిష్టఫర్, రాము, లింగయ్య, లక్ష్మీనారాయణ, సత్యనారాయణ, ఆనంతలక్ష్మి, సుధాకర్, జె గట్టయ్య, ఎస్ నాగేశ్వర్ రావు, ఉమాయున్, రాజేశ్వరరావు, చంద్రయ్య,శ్రీనివాస్ తదితరులున్నారు.

## 27,862 విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్

(మొదటి పేజీ తరువాయి..)

టెక్నాలజీ సెంటర్లుగా మారుస్తున్నట్లు తెలిపారు. మన విద్యార్థులు అంతర్జాతీయంగా పోటీపడేలా తీర్చిదిద్దాలని భావిస్తున్నామన్నారు. అదృష్టం కొద్దీ మన రాష్ట్రంలో ఆదర్శమైన గురువులు ఉన్నట్లు చెప్పారు. ప్రభుత్వ నిర్ణయాలను వారు చాలా చక్కగా అమలు చేస్తున్నారని కితాబునిచ్చారు. ఇంగ్లీష్ మీడియంను పైలట్ ప్రాజెక్టుగా అమలు చేసినప్పుడు ఎంతో సహకరించారని గుర్తు చేసుకున్నారు. గురువులు ఎంత గొప్పవాళ్లైతే సమాజం కూడా అంతే గొప్పగా మారుతుందన్నారు.

## నా ఫోన్‌ని ట్యాప్ చేస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి..)

పంచుతుండడం విడ్డూరంగా ఉందన్నారు. పార్లమెంట్ పరిధిలో సీపీ ఫోన్ ట్యాప్ జరిగిన సమయంలో కేంద్రమంత్రి బండి సంజయ్ ఎందుకు స్పందించలేదని నిలదీశారు. ఈ అంశంలో సీబీఐతో విచారణ జరిపించాలని కౌశిక్‌రెడ్డి డిమాండ్ చేశారు. అధికారులకు తాను ఓ బ్లాక్ బుక్‌ని సిద్ధం చేశానని.. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక ఆ అధికారులకు చీకటి రోజులేనని హెచ్చరించారు. ఎన్నికలకు ముందు పెన్షన్లు పెంచుతామని సీఎం రేవంత్.. అధికారంలోకి మరిచిపోయారని విమర్శించారు. రైతుబంధు, రైతుబీమా, పెన్షన్ల పెంపుపై ప్రశ్నిస్తే కాంగ్రెస్ ఎదురుదాడి చేస్తుందని మండిపడ్డారు. ఒక్కో కుటుంబంలో ఇద్దరికి పెన్షన్ ఇవ్వాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాల్లో ప్రోటోకాల్ ఎందుకు పాటించడం లేదని.. అధికారులు ప్రోటోకాల్ ప్రకారం చెక్కుల పంపిణీ చేపట్టకపోతే హైకోర్టుకు వెళ్తానని హెచ్చరించారు.

## భద్రాద్రి జిల్లాలో ఎన్‌కౌంటర్

(మొదటి పేజీ తరువాయి..)

మణుగూరు ఏరియా కమిటీ కార్యకలాపాలు కొనసాగిస్తున్నది. లచ్చన్న నాయకత్వంలో ఛత్తీస్‌గఢ్ నుంచి వచ్చి ఈ ప్రాంతంలో సంచరిస్తున్నది. ఈ క్రమంలో పోలీసులు అటవీ ప్రాంతాన్ని జల్లడపడుతున్నారు. ఎదురుకాల్పుల్లో గ్రేహౌండ్స్ కానిస్టేబుల్‌కు తీవ్రగాయాలైనట్లు అధికారులు తెలిపారు. ఆ ప్రాంతంలో ఆపరేషన్ ఇంకా కొనసాగుతున్నదని వెల్లడించారు. ఘటనా స్థలంలో 2 ఏకే 47 తుపాకులు, 2 ఎస్ఎల్ఆర్‌లను స్వాధీనం చేసుకున్నారు.

## వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-సెప్టెంబర్ 05: తెలంగాణలో గురువారం నుంచి ఈ నెల 9 వరకు భారీ వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.గురువారం వాయువ్య బంగాళాఖాతం, ఉత్తరాంధ్ర- దక్షిణ ఒడిశా తీర ప్రాంతాల్లో అల్పపీడనం ఏర్పడిందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొన్నది.

## శాశ్వత మరమ్మతులకు టెండర్లు

(మొదటి పేజీ తరువాయి..)

మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. వరద ఉధృతిలోనూ విధుల్లో నిమగ్నమైన నీటిపారుదలశాఖ సిబ్బందిని అభినందించారు. వరదలతో 223 చెరువులకు గండ్లు పడ్డాయని, 159 చోట్ల నష్టం వాటిల్లిందని, 112 కాలువలు తెగిపోయాయని, మొత్తంగా 544 చోట్ల డ్యామేజీలు ఏర్పడగా తక్షణ మరమ్మతులకు రూ.113 కోట్లు అవసరమవుతాయని, శాశ్వత మరమ్మతులకు 900 కోట్లకు పైగా నిధులు అవసరమవుతాయని తెలిపారు. తెగిపోయిన చెరువు కట్టలు, కెనాల్స్ పునరుద్ధరణకు వారం రోజుల్లో టెండర్లు పిలిచి అనుమతులు మంజూరు చేయాలని అధికారులను సూచించారు. వట్టెం పంప్‌హౌజ్ మునకపై పూర్తివివరాలతో నివేదికను అందించాలని సీఈ విజయ్‌భాస్కర్‌ను ఆదేశించారు. కాలువలు, చెరువుల పర్యవేక్షణకు 1800 మంది లష్కర్లను నియమించాల్సి ఉంటుందని, ఆ మేర కు ప్రతిపాదనలను పంపించాలని సిబ్బందికి సూచించారు.నాగార్జున సాగర్ ఎడమకాల్వకు తక్షణ మరమ్మతులను చేపట్టేందుకు ప్రభుత్వం రూ.2.10కోట్లతో పరిపాలన అనుమతులను బుధవారం మంజూరు చేసింది.

## మానవ సేవయే మాధవ సేవ

- సిద్దిపేట నుండి ఆరు లారీల నిత్యావసర సరుకులు
- ఖమ్మంకు ఇప్పుడు మేము పంపిస్తున్నాం
- మాజీ మంత్రి హరీష్ రావు

సిద్దిపేట ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్)-సెప్టెంబర్ 05: వరద బాధితులకు సిద్దిపేట నుంచి మానవ సేవయే మాధవ సేవ అనే లక్ష్యంతో సహాయం చేస్తున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సిద్దిపేటలోని క్యాంపు కార్యాలయం వద్ద ఖమ్మం వరద బాధితులకు సరకులు పంపే వాహనాలకు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడారు. సహాయం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజా పాలనా కాదు రాక్షస పాలన నడుస్తుందని, ముందుగా ప్రభుత్వం మేలుకుంటే మరింత ప్రాణ నష్టాన్ని తగ్గించే అవకాశం ఉండేదని హరీష్ రావు చురకలంటించారు.బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఎమ్మెల్సీల నెల వేతనం వరద బాధితులకు అందిస్తున్నామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ తరహాలో బీజెపి, మిగతా పార్టీల నాయకులు సహాయం చేయడానికి ముందుకు రావాలని కోరారు. తాము వరద బాధితులకు సహాయం చేయడానికి ఖమ్మం వెళ్తే తమపై కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడి చేయడంతో పాటు కేసులు నమోదు చేశారని మండిపడ్డారు. వరద బాధితులు కాంగ్రెస్ ప్రభుత్వం పై దుమ్మెత్తిపోశారని, సిఎం రేవంత్ రెడ్డి తాటాకు చప్పుళ్లకు ఎవరు భయపడరని హరీష్ రావు హెచ్చరించారు. బీఆర్ఎస్ కు వస్తున్న స్పందన ను చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ నేతలు దాడులకు తెగపడ్డారని ధ్వజమెత్తారు. బాధితులకు అన్నం, నీళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వలేకపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇండ్లు నీళ్లలో మునిగి పోయిన వారికి రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రూపాయలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.







# టీచర్ నుండి రాష్ట్రపతి అయిన గొప్ప వ్యక్తి సర్వేపల్లి రాధాకృష్ణ

## ఉపాధ్యాయులను ఘనంగా సన్మానిస్తున్న ఎమ్మెల్యే శ్రీ గణేష్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ సెప్టెంబర్ 05:**

ఉపాధ్యాయ స్థాయి నుండి దేశ రాష్ట్రపతి అయిన గొప్ప వ్యక్తి సర్వేపల్లి రాధాకృష్ణ అని, కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ అన్నారు. గురువారం బోయిన్‌పల్లి బాపూజి నగర్‌లోని గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఆశ్రం హై స్కూల్ ట్రైబల్ వెల్ఫేర్ బాయ్స్‌లో నిర్వహించిన టీచర్స్ డే వేడుకల్లో ఎమ్మెల్యే శ్రీ గణేష్ పాల్గొనారు. అనంతరం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో భాగంగా ఉత్తమ ఉపాధ్యాయులకు, ఉత్తమ విద్యార్థులకు సన్మానం చేసి మెమొంటోలు అందజేశారు. ఈ సందర్భంగా



ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ... సర్వేపల్లి రాధాకృష్ణన్ ఒక టీచర్ నుండి దేశ రాష్ట్రపతి వరకు వెళ్లారంటే ఎంతో కృషి చేసారో మనం గుర్తుచేసుకోవాన్నారు. టీచర్‌గా చదువు చెపుతూ సమాజనీ మంచి దారి వైపు నడిపించిన గొప్ప వ్యక్తి సర్వేపల్లి రాధాకృష్ణన్ అన్నారు. అలాగే అయినకు అత్యునత పురస్కారాలు వద్దని తను పుట్టినరోజుని ఉపాధ్యాయుల దినోత్సవంగా పెట్టాలని రాష్ట్రపతిగా ఉంటూ ఉపాధ్యాయుడిగా మాత్రమే ఆలోచించిన గొప్ప వ్యక్తి సర్వేపల్లి రాధాకృష్ణన్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ట్రైబల్ డెవలప్మెంట్ ఆఫీసర్ కోటాజి, అడిషనల్ డైరెక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, చందన, ప్రిన్సిపాల్ బానోతులాల్, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ పరివర్తనలో అగ్ర భాగాన విద్య





◆ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

సమాజ పరివర్తనలో విద్య అగ్రభాగాన ఉంటుందని అలాంటి విద్యను బోధించే ఉపాద్యాయులు నిబద్ధతతో పని చేసి సమ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఉద్బోధించారు. డా.సర్వేపల్లి రాధాకృష్ణ జన్మ దినం అయిన సెప్టెంబర్ 5 గురువారం రోజు జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో స్థానిక కళ్యాణ సాయి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా.జి.చిన్నా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగిస్తూ సర్వే పల్లి రాధ కృష్ణ ఉపాధ్యాయ వృత్తి నుండి రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి హోదా లో పని చేశారని వారి పుట్టిన రోజున ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నామని తెలుపుతూ ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. మనిషి తనకు తాను సంస్కరించుకొని సమాజ పురోభివృద్ధికి పాటు పడే విధంగా ఉత్తమ వ్యక్తులను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే అని కొనియాడారు. ప్రస్తుతం రాష్ట్రంలో దాదాపు 60 లక్షల మంది పిల్లలు పాఠశాలల్లో చదువుకుంటున్నారని అందులో కేవలం 22 లక్షల మంది విద్యార్థులు మాత్రమే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యాదిస్తున్నారని మిగిలిన వారంతా ప్రైవేటు పాఠశాలల్లో చదువుకుంటున్నారు అన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో లక్షల రూపాయలు వసూలు చేసి అరకొర చదువులు చెబుతుంటే .. ఒక్క రూపాయి తీసుకోకుండా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను బోధించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు, వైద్యానికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి పాఠశాలలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఇటీవలే ఉపాధ్యాయ పదోన్నతులు కల్పించి బదిలీలు సైతం పారదర్శకంగా నిర్వహించడం జరిగిందన్నారు. తనకు వచ్చే 10 కోట్ల బడ్జెట్ తో పాటు సి.ఎస్.ఆర్ ఫండ్ సైతం విద్య, వైద్యానికే ఖర్చు చేయాలని జిల్లా కలెక్టర్ కు సూచించారు. ప్రభుత్వం తరఫున అన్ని చేస్తున్నాం కాబట్టి ఉపాద్యాయులు నిబద్ధత పని చేసి నాన్యమైన విద్యను బోధించాలనీ కోరారు. పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలని, విద్యార్థులకు ప్రేరణ కల్పించాల్సిందిగా సూచించారు. మధ్యతరగతి కుటుంబంలో లక్షల రూపాయలు వెచ్చించి ప్రైవేట్ విద్యాలయాల్లో పిల్లలను చదివించడం ద్వారా వారి ఆర్థిక పరిస్థితిలు చిన్నాభిన్నం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కొంత మంది విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకుంటున్నారని అందువల్ల పిల్లలు వారి తల్లిదండ్రులలో తరచు సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని సూచించారు. సమాజాన్ని సంస్కరించే వ్యక్తులుగా ఉపాధ్యాయులు నిలవాలని వారి అవసరాలు వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఉపాద్యాయులు అప్పుడప్పుడు తమ కుటుంబ సభ్యులతో కలిసి విహార యాత్రలకు వెళ్ళాలని తద్వారా తమ మనస్సుకు విశ్రాంతి పొందాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా.జి. చిన్నారెడ్డి మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ పుట్టింది తమిళనాడులోని తిరుత్తనూర్ లో అయిన ఆయన మన తెలుగువాడు అని గర్వంగా చెప్పుకొచ్చారు. ఒక నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన సర్వేపల్లి కష్టపడి చదివి ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకున్నారన్నారు. స్వాతంత్రం వచ్చాక ఉపరాష్ట్రపతి గాను రెండవ రాష్ట్రపతి గాను పనిచేశారని కొనియాడారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తుందని జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కింద దాదాపు 500 పాఠశాలకు 13.50 కోట్ల నిధులతో మౌలిక వసతులు కల్పించిందన్నారు. అనంతరం జిల్లా నుండి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 52 మంది ఉపాధ్యాయులను మంత్రి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు, జిల్లా కలెక్టర్ శాలువాలు, మెమెంటో లతో సన్మానం చేశారు. కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి గోవింద రాజులు, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ పి. మహేష్, మోటివేటర్ భాస్కర్ గుప్త, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.





# పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలను పూజించాలి

◆ మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్

**తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)-సెప్టెంబర్ 05:**

పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి పూజించాలని మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ అన్నారు.. గురువారం మున్సిపాలిటీ కార్యాలయంలో వార్డ్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గణేష్ నవరాత్రుల సందర్భంగా పట్టణంలో చేపట్టవలసిన కార్యక్రమాలపై పురపాలక సంఘం కార్యాలయంలో సమన్వయ సమావేశాన్ని నిర్వహించి వార్డ్ ఆఫీసర్లకు తగు సూచనలు చేయడం జరిగింది. గణేష్ నవరాత్రుల సందర్భంగా మండపాల దగ్గర ఎప్పటికప్పుడు వార్డ్ ఆఫీసర్లను పర్యవేక్షించాలన్నారు. కమిటీ నిర్వాహకులు మున్సిపల్ పాలకవర్గం పోలీసు, విద్యుత్ అధికారులు సూచించే జాగ్రత్తలు తప్పక పాటించాలని, మండపాల సభ్యులందరు అధికారులకు సహకరించాలని కోరారు. రోడ్లపై ఫ్లెక్సీలను ఏర్పాటు చేయకూడదని రోడ్ల పైన ఫ్లెక్సీలను ఏర్పాటు చేయటం వలన రవానాదారులకు ఇబ్బందులు తలెత్తుతాయని కావునా మండపాల వద్దనే ఫ్లెక్సీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నవరాత్రులు పూర్తయిన అనంతరం గణేశుని విగ్రహం నిమజ్జనానికి తీసుకెళ్తున్న రోజున మండపం నిర్వాహకులు ప్రజలకు సహకరిస్తూ మండపాన్ని తీసేసిన వెంటనే ఎలాంటి అపరిశుభ్రత లేకుండా చూడాలన్నారు. ప్రతిరోజు మున్సిపల్ వారి చెత్త వాహనం ఉదయాన్నే ఇంటింటికి వెళ్తూ చెత్త సేకరిస్తుంది కాబట్టి వినాయక మండపాలను చెత్త వాహనం వెళ్ళుటకు మార్గం ఉండేలా మండపం ఏర్పాటు చేసుకోవాలన్నారు. నిమజ్జన ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు నిర్వహిస్తూ, చీకటి వేళలో భక్తులకు అసౌకర్యం కలగకుండా విద్యుత్ దీపాలను సైతం ఏర్పాటు చేసుకోవాలన్నారు. వర్షాలు అధికంగా పడినందువల న నీటి ప్రవాహం ఎక్కువగా ఉంటుంది కాబట్టి చెరువుల వద్దకు ఎవరిని వెళ్లేనివ్వకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

గణేష్ నిమజ్జనం సందర్భంగా వెళ్ళే మార్గంలో అడ్డుగా ఉండే చెట్ల కొమ్మలు మాత్రమే కత్తిరించాలని చెట్లను నరకకుండా చూడాలన్నారు. గణేష్ విగ్రహాల నిమజ్జనం జరిపే ప్రతి చెరువు వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని, బారికెడ్లను ఏర్పాటు చేస్తున్నామని నిమజ్జనానికి వచ్చే భక్తులు జాగ్రత్తలు పాటించాలన్నారు చెరువుల వద్ద గజ ఇతగాళ్ళు, రెస్క్యూ టీం సభ్యులు ఎప్పుడు అందుబాటులో ఉంటారని రాత్రి వేళలో భక్తులకు అసౌకర్యం కలగకుండా చెరువుల వద్ద విద్యుత్ దీపాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కౌన్సిలర్ సభ్యులంతా కూడా తమ తమ వార్డులోని వినాయక మండపాలకు తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల నిర్వాహకులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు. వర్షాల కారణంగా మండపాల నిర్వహకులు విద్యుత్ పట్ల జాగ్రత్తలు పాటించాలన్నారు. నిమర్జన కార్యక్రమంలో మున్సిపల్, పోలీసు సిబ్బంది తరహాలో ఎన్ఎస్ఎస్. వాలంటరీ ఆర్గనైజేషన్ వారు పాల్గొనేలా చూస్తామన్నారు. పట్టణంలో వినాయక నిమజ్జనం దాదాపు మూడు రోజులు నిర్వహించే అవకాశం ఉన్నందున పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. నిర్వాహకులు అందరూ మున్సిపల్,పోలీస్ శాఖల వారు సూచించిన మార్గాల ద్వారానే గణపతులను చెరువులలో నిమజ్జనం చేయాలని సూచించారు. పట్టణాన్ని ఎప్పటికప్పుడు సీసీ కెమెరాల నిఘా ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని ,పట్టణంలో ఈసారి దాదాపు 250 గణపతులను నెలకొల్పనున్నట్లు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కట్ట స్వామి. టౌన్ ప్లానింగ్ అధికారి రమేష్. హెల్త్ అసిస్టెంట్ రాజు. వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.



## గురుకులాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులకు ఘన సన్మానం

◆ ఎన్ఎస్‌యుఐ నాగర్ కర్నూల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి యశ్వంత్

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ సెప్టెంబర్ 5:**

ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ.. సిపిఎం ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ అనురాధ ఆదేశాల అనుసారం గా గురువారం ఎన్ ఎస్ యు ఐ నాగర్ కర్నూల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి యశ్వంత్ సమక్షంలో అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలోని ఉన్న ఆయా గురుకుల పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్ లను పూలమాలలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా మన్ననూర్ టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ బాలికల గురుకుల ప్రిన్సిపాల్ రూప దేవి, పివిటిజి ప్రిన్సిపాల్ గోవర్ధన్, ఆర్ఐటిఐ ప్రిన్సిపాల్ లక్ష్మణస్వామి ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## ఐలేని నాగమ్మ దశ దిన కర్మలో పాల్గొన్న ఘాట్స్ రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్

**నేటి ఫోకస్ న్యూస్, నాచారం:**

బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఐలేని మహేష్ తల్లి దశదిన కర్మలో ఘాట్స్ రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐలేని నాగమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళలర్పించారు. నాగమ్మ పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు రెబల్ రాజు, ఘాట్స్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటకాయల కుమార్, అంబేద్కర్ విగ్రహ కమిటీ ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, నాయకులు కృష్ణయ్య, ఆటో రవి, అశోక్, తదితరులు పాల్గొన్నారు.



## సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని గురుపూజోత్సవం

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ సెప్టెంబర్ 5:**

సెప్టెంబర్ 5 న. జరుపుకుంటున్నం గురువు అంటే చీకటి నుండి వెలుతురుకు తీసుకపోయేవాడని అలాగే అన్ని వృత్తులలో కల్లా ఉపాధ్యాయ వృత్తి ఉత్తమమైనదని ఒక గురువు ఎంతోమంది కలెక్టర్లను, న్యాయవాదులను, పదవులను పొందే విధంగా గురువు అనే ఒక్క రే చేస్తాడన్నారు. ఈ సమాజంలో గురువుకున్న విలువలు మరెవరికి లేదని మాత, పితా, గురు తర్వాతనే దైవమని మొదటి గురువు తల్లి అయితే, జ్ఞానం నేర్పించేవారు మన ఉపాధ్యాయులు అన్నారు. ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకొని అమ్రాబాద్ మండలం మన్ననూర్ గ్రామంలోని మార్గదర్శి స్కూల్ హెడ్మాస్టర్ చందూరు కృష్ణయ్య మండల్ కోఆప్షన్ నెంబర్ అబ్దుల్ రహీం శాలువాతో సన్మానించాడు. ఈ గురు దినోత్సవ గురించి కొండపల్లి వెంకటయ్య, సంబు వెంకటరమణ, జూలూరి సత్యనారాయణ, గురువు యొక్క విలువలను తెలుపుతూ ఉపన్యసించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

## కంటోన్మెంట్‌లోకి ఎంట్రీ అయిన హైడ్రా..

**- ప్రభుత్వ స్థలాలు కబ్జా చేసిన కబ్జాదారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతుంది**

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ సెప్టెంబర్ 05:**

కంటోన్మెంట్ నియోజకవర్గానికి హైడ్రా ఎంట్రీ అయింది. ఎంతమంది ఎఫ్.టి.ఎల్ భూమి, నాలా, బోయిన్ చెరువు, తిరుమలగిరి చెరువు లను, అక్రమించుకున్నారో కబ్జాదారుల గుండెలో రైలు పరిగెడుతుందని, స్థానిక ప్రజలు అంటున్నారు. హైడ్రా కమిషనర్ రంగనాథన్ తిరుమలగిరిలోని జయలక్ష్మి గార్డెన్ సమీపంలోని ఉన్న నాలా, మరియు నాలా పక్కన ఉన్న ఆడి కార్ల సర్వీస్, ఎస్ఎంఆర్ ఎస్టేట్ లు ఎఫ్ టి ఎల్ మరియు బఫర్ జోన్ లో ఉందని, ప్రభుత్వ స్థలాలను రక్షించాలని, న్యాయవాది నాగేష్ హైడ్రాను కోరారు. హైడ్రా కమిషనర్ కంటోన్మెంటు తిరుమలగిరిలోకి రావడంతో బఫర్ జోన్ లో ఉన్న స్థానిక ప్రజలు అందులకు గురవుతున్నారు. సుమారుగా 50. 60 సంవత్సరాలు నుండి నివాసముంటున్న పేద ప్రజలను వదిలిపెట్టి, భూ అక్రమ కబ్జాదారుల నుండి ప్రభుత్వ స్థలాలను స్వాధీనం చేసుకోవాలని స్థానిక ప్రజలు హైడ్రా ను కోరుతున్నారు. కంటోన్మెంట్ లోని రెండోవాడు రసూల్ పుర ప్రధాన నాలాను హైడ్రా కమిషనర్ సందర్శిస్తారా లేదా అనేది ప్రశ్నార్థకంగా మారింది.